199) శంకరాభరణం

ప॥ అది నే నెఱుగనా అంతలో భ్రమతుగాక । మదనజనక నాకు మంచిబుద్ధి యియ్యవే ॥

చ॥ యెంత లోకానుభవము అంతయు వ్రిథా నష్టి । కొంతైనా బ్రహ్మ చింత కోటిలాభము ।
వింతైనజనులతోడివినోదము నిష్ఫలము । చెంత సజ్జనసంగతి చేరినయాదాయము ॥

చ॥ నానాదేశవార్తలు నడుమ జింతామూలము । పూనినపురాణగోష్ఠి పుణ్యమూలము ।
ఆనినకృషివాణిజ్యాలన్నియు దీరనివెట్టి । మాననియాచార మాత్మకు బడ్డపాటు ॥

చ॥ పలుచుట్టరికములు బట్టబయలుతగుళ్ళు । చెలగునాచార్యసేవ జీవన్ముక్తి ।
బలిమి శ్రీవేంకటేశ పరగ రెండువిధాలు । నిలుకడయినవాడవు నీవే యిన్నిటికి ॥